యర్రగుంట్ల పురపాలిక గ్రేడు మార్పునకు ప్రతిపాదన

- పట్టణ జనాభా 45600 - డియంఏకు నివేదిక

- మార్పుతో ప్రత్యేక నిధుల అవకాశం

విశాలాంధ్ర - యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంత మైన యర్రగుంట్ల పురపాలిక ప్రస్తుతం నగర పంచాయితీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 32600 ఉండగా ఆ నేపథ్యంలో 2012 నగర పంచాయితీగా మార్పు చెందింది. మున్సిపల్ నిబంధనల ప్రకారం జనాభా సంఖ్య 40 వేలకు పైబడితే గ్రేడ్-3 మున్సిపాలిటీగా గుర్తిస్తారు. ప్రస్తుతం యర్రగుంట్ల పురపాలిక జనాభా 45600 ఉండటంతో గ్రేడ్-2 మున్సిపాలిటీగా మార్చాలని కోరుతూ ఇక్కడి అధికారులు విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు (డియంఏ) ప్రతిపాదనలు పంపారు. ఉమ్మడి కడప జిల్లాలో ఇప్పటి వరకూ రాయచోటి గ్రేడ్-1 మునిసిపాలిటీగా ఉండగా గ్రేడ్-2 కింద పులివెందుల, రాజంపేట ఉన్నాయి. మైదుకూరు, జమ్మలమడుగు, బద్వేల్ గ్రేడ్-3 మున్సిపాలిటీలుగా కొనసాగుతున్నాయి. తాజా ప్రతిపాదనల మేరకు యర్రగుంట్లకు గ్రేడ్-2 గుర్తింపు లభిస్తే ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా స్టార్టప్ గ్రాంట్ కింద నిధులు సమకూరే అవకాశం ఉంటుంది. తద్వారా పురపాలిక పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని చెప్పవచ్చు.

కోటావారిపల్లిలో పోలీసులు పల్లెనిద్ర



విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: కోటావారిపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామ సభలో తాలూకా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండాలని, ఇందుకు చిన్న చిన్న సమస్యలపై గ్రామ సర్పంచ్, పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకుని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రానున్న వినాయక చవితి ఉత్సవాలను గ్రామంలోని అన్నివర్గాలను కలుపుకుని సమిష్టిగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వర్గాలుగా ఏర్పడి సమస్యలు సృష్టించిన ఎంతటి వారైనా.. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ సత్యనారాయణ హెచ్చరికలు చేశారు. ఈ పోలీస్ పల్లెనిద్రలో కోటావారిపల్లి గ్రామ సచివాలయం మహిళా పోలీస్, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్యం కోసం ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-లింగాల: ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీపీ రమాదేవి అన్నారు. లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వాలంటీర్లు ఆరోగ్య సమస్యపైన సర్వే నిర్వహిస్తారన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారు వాలంటీర్లకు తెలియజేస్తే వైద్యసిబ్బంది వచ్చి వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారమందిస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మధ్యతరగతి, పేదల శ్రేయస్సు కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచు మల్లికార్జునరెడ్డి, వాలంటీర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ సీఈవో ఆకస్మిక తనికి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని ఉమ్మడి కడప జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రమణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు . కెవి పల్లె మండల పరిషత్ కార్యాలయం తనకి లో భాగంగా వెళుతూ సంబేపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎంపీడీవో నరసింహులు తో మండల పరిషత్ కార్యాలయం సమస్యలపై ఆరా తీశారు. మండల పరిష త్ కార్యాలయం ప్రస్తుతం జరుగుతున్న పనులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పెన్షన్‌లు

విశాలాంధ్ర-నందలూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని నల్ల తిమ్మయ్య గారి పల్లి సర్పంచ్ గీతాల నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం నల్లతిమ్మాయపల్లి గ్రామ సచివాలయం లో వై ఎస్ ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమం లో భాగంగా నూతనంగా మంజూరైన 9 కొత్త పెన్షన్స్ లను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు తమ దృష్టికి తీసుకురావాలనీ అన్నారు. జడ్పీటీసీ సభ్యులు గడికోట సుబ్బారెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు రామచంద్రయ్య, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

పది మంది జూదరుల అరెస్టు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ సమీపంలో గల నాపరాళ్ల గనుల్లో శుక్రవారం జూదం ఆడుతున్న పది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1.56 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు సీఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో దాడులు చేయగా పది మంది పట్టుబడ్డారని, మరో 8 మంది తప్పించుకున్నట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వారీగా ఓటు లిస్టు పరిశీలన



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రం పరిధిలోని పోలింగ్ కేంద్రాల బూతులవారీగా ఓటరు లిస్టు బిఎల్‌వోలు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఓటర్ల లిస్టును పరిశీలించి డబుల్‌ఎంట్రీలు, మరణించిన వారి పక్క పోలింగ్ కేంద్రాలలో మరో మండలాలలో ఓటు నమోదైన ఇటువంటి వాటిని గుర్తించి తొలగించడం జరిగిందని అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండలం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహులు తెలిపారు. మండలంలోని గ్రామాలలో పరిశీలన చేయడం జరిగిందని అందులో భాగంగానే ఓటర్లు లిస్టు పరిశీలన కార్యక్రమంలో భాగంగానే లిస్టు తెప్పించడం జరిగిందన్నారు. బీఎల్‌ఓలు పార్టీలకు అతీతంగా తమ విధులను నిర్వహించాలని వారిని పేరుపేరున అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు.

స్థానిక సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలి:కలెక్టర్

విశాలాంధ్ర - మైదుకూరు : గ్రామ స్థాయి లోని సమస్యలను మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. శుక్రవారం మైదుకూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, బద్వేలు ఆర్డీవో వెంకట రమణలు. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గ్రామ స్థాయి సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం మొత్తం మైదుకూరు మండలం చేరుకోవడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలందరూ "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే చాలా వరకు ఆయా గ్రామాల్లోని సమస్యలకు సచివాలయాల పరిధిలోనే పరిష్కారం అందివ్వడం జరుగుతోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలకు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి మాట్లాడుతూ నిజమైన ప్రజల వద్దకు పాలన శుక్రవారం మైదుకూరు పట్టణంలో ప్రత్యక్షంగా, సుస్పష్టంగా దర్శనమిస్తోందని ప్రశంసించారు. జిల్లా స్థాయి అధికారులు మొత్తం మైదుకూరు మండలంలో తిష్టవేసి గ్రామాల్లో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోహం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా గ్రామ సచివాలయాల్లోనే స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం: "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ప్రారంభానికి ముందుగా మైదుకూరు ఎంపిడివో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో ఎవరెవరు ఏ విధులు నిర్వహించాలి ? అనే విషయమై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, మండలాధ్యక్షులు థామస్, ఉప మండలాధ్యక్షులు రఘురామిరెడ్డి, తిప్పిరెడ్డిపల్లె సర్పంచ్ బండి నాగేంద్ర ప్రసాద్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, మైదుకూరు పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విశాలాంధ్ర చెన్నూరు : సెప్టెంబర్ 14వ తేదీ హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఓబులంపల్లె పాఠశాలలో విద్యార్థులకు హిందీ పాటల , డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు మొగల్ కాజా హుస్సేన్ తెలిపారు. చాలా సులభమై భాష అని , హిందీ భాష ఎంతో మందికి జీవనోపాధిని కలిగించినటువంటి భాషని ఆయన కొనియాడారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులకు హిందీ పాటల డ్రాయింగ్ కాంపిటీషన్‌లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖదీర్ భాష, ఎల్లేశ్వర రావు, శ్రీనివాసులు, సుజాత, శ్రీనివాసమూర్తి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షలా ఫైబర్‌గ్రిడ్ సేవలు

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం వేంపల్లె పంచాయతీ పరిధిలో ఫైబర్‌గ్రిడ్ సేవలు అందని ద్రాక్షలా తయారయ్యాయని బిజెవైఎమ్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యులకు అందుబాటు లో ఉండాలన్న ఉద్దేశంతో డిజిటల్ ఇండియాలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేశార న్నారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి అతి తక్కువ ధరకు రూ. 149 లకే ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ ఈ పథకం సీఎం సొంత నియోజకవర్గం వేంపల్లెలో అబాసుపాలైందన్నారు. కేబుల్‌లాగి కనెక్షన్లు ఇవ్వడంలో జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. అలాగే ఈ పథకం ద్వారా ఇంటర్నెట్, టెలిఫోన్, వైఫై వంటి సేవలు అందుబాటులోఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టె పథకల గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ ఫైబర్ గ్రిడ్ ద్వారా వివిధ అంశాలు తెలుసుకుంటారనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వంలో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఆధ్వర్యంలో ప్రారంభించారన్నారు. ఈ పథకం విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అధికారపార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో జోక్యం చేసుకుని ఫైబర్‌గ్రిడ్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సుష్మ, మహేశ్వరి, సునిల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

జనసేన టిడిపి కలయిక చారిత్రాత్మక నిర్ణయం



విశాలాంధ్ర -సుండుపల్లి: టిడిపి,జనసేన కలయిక చారిత్రాత్మక నిర్ణయం అని రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు భగవాన్ సాయి రెడ్డి సుండుపల్లెలో శుక్రవారం తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం కక్ష కట్టి జైలుకు పంపిం చడం రాష్ట్ర ప్రజలు చూస్తూనే ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపుతో రాజ్యాధికారం రాదు అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తిం చుకోవాలని అన్నారు. అన్ని దేశాలలో ఉన్న తెలుగు ప్రజలు అందరూ చంద్ర బాబు అరెస్టును ఖండిస్తున్నారని ఆయన అన్నారు. నిత్యం ప్రజా సంక్షేమాన్ని ఆలోచించే చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రజాస్వామికం, అరాచక పాలనకు నిదర్శనం అన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



విశాలాంధ్ర - యర్రగుంట్ల : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్‌కు తరలించడాన్ని నిరసిస్తూ స్థానిక ముద్దనూరు రోడ్డులోని మహబూబ్ సుభాని దర్గాలో శుక్రవారం ఆ పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రబాబు త్వరలో కడిగిన ముత్యంలా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ 400 దీపాలు వెలిగించడంతో పాటు అక్కడ కొబ్బరి కాయలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దశేట్ (చాంద్ బాషా), ఇమాం హుస్సేన్, బి యం బాష, నేతాజి బాష, టైలర్ మాబు, చిలమకూరు ఇస్మాయిల్, చిన్నా, రఫీ, లాలు, మాణిక్ బాష, దియాజ్, పార్టీ మండల బాధ్యులు మాలేపాడు మోహన్ రెడ్డి, పసుపుల రమేష్ రెడ్డి, రామమోహన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, కోడూరు శివశంకర్ రెడ్డి, వెంకటేష్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర -కడప : వినాయక ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆదివారం కడప నగరం మురళి హాల్ పక్కన గల ఎంజాయ్ కర్రీ పాయింట్ వద్ద ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. ఎంజాయ్ ఐస్క్రీమ్ రవి, ఆయన సతీమణి ,23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయ లక్ష్మి ల నేతృత్వంలో గత పది సంవత్సరాలుగా ఇక్కడ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ సాంప్రదాయాన్ని వారు కొనసాగిస్తూ సోమవారం జరుపుకోనున్న వినాయక చవితి కోసం ఆదివారం సాయంత్రం 4. 30 నిమిషాలకు ఎంజాయ్ కర్రీ పాయింట్ వద్ద వినాయక విగ్రహాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఆదివారం సాయంత్రం పంపిణీ చేసే సమయానికి అక్కడికి వచ్చి మట్టి విగ్రహాలు స్వీకరించి పండుగ చేసుకోవాలని కోరారు.మట్టి విగ్రహాలు పూజించి నీటిలో నిమజ్జనం చేయడం మన సాంప్రదాయమని,ఇలా చేయడం ద్వారా ప్రకృతికి ,ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు అన్యాయం: జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అని టిడిపి, జనసేన పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు.టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో రిలేనిరాహర దీక్షలు చేపట్టి శుక్రవారానికి 3 వ రోజుకు చేరుకు న్నాయి.ఈ సందర్భంగా టిడిపి, జనసేన పార్టీల నాయకులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చమరగీతం పాడుదామని పిలుపునిచ్చారు. 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏ మచ్చ లేని చంద్రబాబు ను అరెస్టు చేయడం దారుణమన్నారు. టిడిపి నాయకులు విశ్వేశ్వరనాయుడు, నాగరాజు, వెంకటేశ్వరరాజు రమణ, రమేష్ బాబు, జయప్రకాష్, చెన్నరాయుడు, కిరణ్,చలపతి, గిరినాయుడు, సుబ్బరాఘవులు, శివయ్య, కిష్టయ్యనాయుడు, చిన్న, అనితదీప్తి, జయచంద్ర, శశివర్ధన్, జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర ,వెంకటేష్,దినకరబాబు,మణి,రమేష్, వీరేంద్ర, నవీన్ కుమార్, శివకుమార్,వీర మహిళ కుప్పాల జ్యోతి ,యానాదయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విమర్శనాస్త్రాలు సంధించారు.

ప్రొద్దుటూరులో పార్కింగ్ సమస్యలు తీర్చండి

ఏఎస్పీ, ట్రాఫిక్ సీఐకు కౌన్సిలర్ ఇర్ఫాన్ వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలంటూ 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష శుక్రవారం ఏఎస్పీ ప్రేరణ కుమార్, ట్రాఫిక్ సీఐ యుగంధర్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఇర్ఫాన్ మాట్లాడుతూ పట్టణంలోని కోనేటికాల్వ వీధి, శివాలయం వీధి, హెూమస్‌పేట దగ్గర ప్రాంతాల్లో సెంట్రల్ పార్కిం గ్ ఏర్పాటువిశయంలో కొందరు ఆటో స్టాండ్లు, తోపుడు బండ్లు, కొందరు స్థలాను రిజర్వేషన్ చేసుకొని రోడ్లు కట్టుకోవడం వల్ల వాహణదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఏఎస్పీ, సీఐకు వివరించారు. పార్కింగ్ స్థలాలు చాలా ప్రాంతాల్లో లేకపోవడంతో వాహణాదారులు రోడ్లపైను వాహ ణాలు నిలపడం వల్ల భారీ వాహణాలు వచ్చిన సమయంలో ట్రాఫిక్ అంతరా యం ఏర్పడుతుందని తెలిపారు. పార్కింగ్ స్థలాల కోసం ప్రత్యేక స్థలాలను గుర్తించాలని కొందరు నిర్మాణదారులు వర్కింగ్ స్థలాలు వదలకుండా నిర్మాణాలు చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఏఎస్పీకు వివరించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కు లను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి చేతులమీదు గా బాధితులకు అంద చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామ న్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించడమే కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద నిధులను మంజూరు చేసి పేదలను ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో సీఎం సహాయనిధి కింద కోట్లాది రూపాయలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కమాల్‌బాష, కాకర్ల నాగశేశారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో డబ్బులు వసూలు దుర్మార్గం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : ఉచితంగా వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్ ఐ స్కాన్ రిపోర్టులకు డబ్బులు వసూలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి రిమ్స్ ఆసుపత్రిలో పర్యటించడం జరిగింది. ఈ క్రమంలో కొందరు రోగులు ఆయన వద్దకు వచ్చి ఎమ్మారై స్కాన్ రిపోర్టులకు 250 రూపాయలు (ఒక కాపీకి) వసూలు చేస్తున్నారని విన్నవించారు. అనంతరం ఎమ్మారై స్కాన్ సెంటర్ దగ్గరికి వెళ్లిన విష్ణు ప్రీతమ్ రెడ్డి గారు అక్కడ జరుగుతున్న అవినీతిపై సంబంధిత (ప్రమోదిని డయాగ్నస్టిక్ సెంటర్) యాజమాన్యాన్ని నిలదీసి వారితో వాగ్వాదానికి దిగడం జరిగింది. డబ్బులు వసూలు చేయడం అక్రమము అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన అక్కడ బైఠాయించి నిరసన తెలుపడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారులకు విషయం తెలియజేయగా వారు తమకేమీ సంబంధం లేదని తమకు అసలు తెలియదని చెప్పడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఆరు సంవత్సరాల నుంచి ఈ విధంగా డబ్బులు వసూలు చేస్తూ రోగుల దగ్గర నుంచి ప్రమోదిని డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యం వందల కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జించిందని ఆయన ఆరోపిం చారు. అక్రమంగా పేద రోగుల దగ్గర నుంచి ఎమ్మారై స్కాన్ రిపోర్టులకు డబ్బులు వసూలు చేస్తున్న ప్రమోదిని డయాగ్నస్టిక్స్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అధికారులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చార్లెస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ పాలగిరి శివ, మామిళ్ళ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగాధర్, నగర మహిళ అధ్యక్షురాలు లావణ్య,రాష్ట్ర నాయకులు లక్ష్మయ్య, కాంగ్రెస్ శ్రేణులు శ్రీహరి, చంద్ర,హబీబ్, ఆనందు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపుదాం

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని సాగనం పుదామని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రెండోరోజు శుక్రవారం వేంపల్లె మండల టీడీపీ నాయకులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అసమర్థ విధానాల వల్ల రాష్ట్రమంతటా అశాంతి నెలకొందన్నారు. ప్రజలెవ్వరూ సుఖసం తోషాల మధ్య లేరన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తున్న జగన్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరిం చారు. కావాలనే రాజకీయ కుట్రతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని, ఇవి కోర్టులో నిలవడదన్నారు.

దీక్షాపరులకు సంఘీభావం: స్థానిక టీడీపీ కార్యాలయంలో రిలే దీక్ష చేపట్టిన వేంపల్లె మండల టీడీపీ నాయకు లు పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూ రు వెంకట రామిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఆ మేరకు ఆయన నాయకులకు భరోసా ఇచ్చారు. జగన్ అసమర్థ విధానాలకు చరమగీతం పాడేరోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. చంద్ర బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన హామీనిచ్చారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరం చిన్న చౌక్ రెడ్డి కాలనీ లో శుక్రవారం టిడిపి నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివ కొండారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రెడురోజులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ నిరసన దీక్షలకు ముఖ్య అతిథులుగా టిడిపి పొలిట్ బ్యూరో సబ్యులు అర్ శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ మాధవి రెడ్డి లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నారా చంద్ర బాబు నాయుడు అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య అని అన్నారు. చంద్రబాబు మచ్చ లేని నాయకుడుగా బయటికి వస్తారని, రాబోయే డిటిపి ప్రభుత్వమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హరి ప్రసాద్, సానపురెడ్డి రవి శంకర్ రెడ్డి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, బండి జయ శేఖర్, అనపర్తి నాగరాజు, తెలుగు మహిళా నాయకురాలు మురికినాటి సునీత, వరదా పార్వతీ, రామలక్ష్మమ్మ, స్వర్ణలత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని మాధవరం 2 గ్రామపంచాయతీలో రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న సురక్ష' తరహాలోనే ప్రజల కోసం ఇది మరో కార్యక్రమమన్నారు.పౌరుల ఆరోగ్య సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యమన్నారు.అనారోగ్య బాధితులను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థకు నాంది అన్నారు. 5 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపులు ఏర్పాటని, రాజంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి ఇల్లూ ఆయా అధికారులు కవర్ చేయాలన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన పరీక్షలు చేయడం పాటు మందులు అందజేయాలనీ సంభందిత అధికారులకు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు, పాల్గొన్నారు.

మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: ఎమ్మెల్యే



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి తిరిగి వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ భవణంలో డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మూడు విడతల అమౌంట్‌ను ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా మంజూరు చేసిన రూ.18లక్షల 57వేలు అందచేశారని అన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు పసుపుకుంకుమ పేరుతో రూ.10వేలు ఇచ్చి అధికారంలోకి రావాలని పన్నిన కుతంత్రాలను పసిగట్టిన మహిళలు వైకాపా ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారన్నారు. ఈ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఏడాదికి అందించాల్సిన అమౌంట్‌ను అందచేసిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, మెప్మా టీఈఈ కెజియాజాస్మిన్, సీఓలతో పాటు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల రిలే దీక్షలు



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో ఆయనకు మద్దతు గా బ్రహ్మంగారి మఠం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మల్లెపల్లె సర్పంచ్ భర్త, నారాయణ యాదవ్ కార్యకర్తలతో కలిసి దీక్షలో పాల్గొని మద్దతు పలికారు. చంద్రబాబుకు మద్దతుగా దువ్వూరు మండల తేదేపా నాయకులకు మద్దతుగా బ్రహ్మంగారి మఠం నాయకులు మద్దతు పలికి దీక్షలో పాల్గొన్నారు. టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమంతో మద్దతు తెలపడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తేదేపా నాయకులపై కక్ష సాధింపులు, తప్పుడు కేసులు బనాయిస్తూ జైలుకు పంపిస్తున్నారని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ప్రజల హృదయాలలో చంద్రబాబు ఉన్నారని అన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

ఏజెన్సీలకు దోచిపెట్టే చెత్తపన్నును రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర – కడప రూరల్ : నగరంలో ఒక్కో చెత్త ఆటోకు నెలకు 63 వేలు చొప్పున ప్రైవేట్ ఏజెన్సీలకు దోచిపెట్టే చెత్త నిర్ణయాలను పాలకులు ఉపసంహరించుకోవాలని సిపిఐ కడప నగర కార్యదర్శి యస్. వెంకట శివ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ నగర కార్యాలయంలో ఎన్టీఆర్ నగర్ సిపిఐ శాఖా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వెంకట శివ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో కొత్తగా చెత్త పన్నును ప్రవేశపెట్టి ఇళ్ల వద్ద నుండి షాపుల వద్ద నుండి ముక్కు పిండి చెత్త పన్నులను వసూలు చేస్తూ.. ఈ డబ్బులు అందర్నీ చెత్త కాంట్రాక్టర్‌కు అప్పచెప్పుతూ సరిపోకపోతే కార్పోరేషన్ జనరల్ ఫండ్ నుంచి చెల్లించేలా నిసిగ్గుగా కార్పొరేటర్లు జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేయ డం దారుణమన్నారు. జనం డబ్బులను కాంట్రాక్టర్లకు దోచిపెట్టె పాలకుల చెత్త నిర్ణయాలను కడప నగర ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. నగర పాలక సంస్థనే సొంతంగా వాహనాలు ఏర్పాటు చేసుకుని ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలన్నారు. క్లాప్ పథకం ఫ్లాప్ అయిందని.. చెత్త ద్వారా సంపద సృష్టించే, నగర పాలకకు ఆదాయం చేకూర్చే చర్యలు అటకెక్కాయని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు పగడపూల మల్లికార్జున, ఆవుల నారాయణ సభ్యులు రాముడు, సుంకన్న, జొన్న రాముడు, పుల్లయ్య, దస్తగిరమ్మ, ఉరుకుందమ్మా, అరుణ, శివ, నరసింహ, ఆదిలక్ష్మి, ఓబులమ్మ రమణమ్మ ,గిరి ,చిట్టి , సుగుణమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర – యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో త్వరలో నియోజకవర్గ స్థాయిలో జరుగనున్న వివిధ క్రీడలకు సంబంధించి క్రీడాకారుల ఎంపికల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, యోగాతో పాటు టెన్నికాయిడ్, అథ్లెటిక్స్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయిలో ఎంపిక చేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు యస్. రామాంజనేయ రెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో యంఈఓ శివ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీలలో రానించడం ద్వారా జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కాగా శనివారం కూడా క్రీడాకారుల ఎంపికలు కొనసాగనున్నాయి.

కెమికల్స్ వినియోగం ఫిర్యాదుపై పరిశీలన

విశాలాంధ్ర – యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని జువారి సిమెంటు పరిశ్రమ ఉత్పత్తి ప్రక్రియలో కొన్ని రసాయన ద్రావకాలను (కెమికల్స్) వినియోగిస్తున్న నేపథ్యంలో దుర్వాసన వెదజల్లబడుతూ సమీప గ్రామాల ప్రజల ఆరోగ్యాలపై పెను ప్రభావం చూపుతోందని ఇటీవల పత్రికలలో వచ్చిన కథనాలు, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కడపలోని వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారి అనిల్ కుమార్ కోడూరు గ్రామంలో పరిశీలన జరిపారు. దుర్వాసనపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు కర్మాగారం నుండి వెలువడుతున్న దుర్వాసనతో తాము పడుతున్న ఇబ్బందులను అధికారులకు వివరించారు.

ఇసుక అక్రమ రవాణాకు సాక్ష్యం ఇదిగో..: ఆప్

విశాలాంధ్ర–వేంపల్లె: వేంపల్లె పాపాఘ్ని నది నుంచి ఇసుకను అక్రమంగా రవాణా సాగిస్తున్న ఓ ట్రాక్టరును శుక్రవారం ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు అహ్మద్, తాజ్, మౌలాలిలు పట్టుకున్నారు. పాపాఘ్నినదిలో ఇసుక తీసుకెళ్తున ట్రాక్టరు వద్దకు వారు వెళ్లారు. అక్కడ ఇసుకకు సంబంధించిన విధి విధానాలు, అనుమతులు తదితర వాటిపై ప్రశ్నించారు. సరైన సమాధానం రాకపోవడంతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విషయాన్ని వారు గ్రహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంపల్లె పాపాఘ్ని నది నుంచి రోజురోజుకు ఇసుక అక్రమ రవాణా అధికమవుతోందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో సాగు,తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు., ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు.

వైవియు గార్డెన్ సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర – కడప వై.వి.యు : యోగి వేమన విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ ను కడప నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు సందర్శించారు. గార్డెన్ లో పెరుగుతున్న వివిధ జాతుల మొక్కలను, అంతరించిపోతున్న జాతుల సంరక్షణ విధానాన్ని, ఔషధ మొక్కలను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. దేశంలోనే అతి పెద్ద పత్రమైన విక్టోరియా అమజానికా ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మొక్క పెరుగుదల గురించి, బొటానికల్ గార్డెన్లో సంరక్షిస్తున్న మొక్కల గురించి గార్డెన్ సంచాలకులు, వృక్షశాస్త్ర శాఖ ఆచార్యులు ఏ మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కాలర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

స్మార్ట్ స్ట్రీట్ పనులను పరిశీలించిన వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని శివాలయం సర్కిల్ నుండి బస్టాండ్ వరకు శరవేగంగా నిర్మితమవుతున్న స్మార్ట్ స్ట్రీట్ పనులను మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి పరిశీలించారు. పనులలో ఎక్కడ జాప్యం జరగకుం డా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ పనులను బంగారురెడ్డి ప్రతిరోజు పర్యవేక్షిస్తు, అధికారులతో చర్చిస్తూ త్వరగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

గిరిజనుల భుక్తి కోసం భూములు అడిగితే అక్రమ కేసులా..!
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర – కడప కలెక్టరేట్ : అడవితల్లి బిడ్డలు గిరిజనుల భుక్తి కోసం భూములు అడిగినందుకు గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ నాయక్ పై పెట్టిన అక్రమ కేసులు రద్దుచేసి విడుదల చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, షికారుపాలెం గ్రామంలో నివాసముంటున్న సుగాలి గిరిజన తండా బిడ్డలకు అటవీ భూములపై హక్కు కల్పించి ఆదుకోవాలని గత అనేక సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్నారన్నారు. అందులో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న విశ్వనాథ్ నాయక్ తో పాటు మరికొందరిపై అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం విచారకరమన్నారు. పాలక ప్రభుత్వా లు ఎన్నికల ముందు అర్హులైన ఎస్సీ ఎస్టీలకు సాగు భూమి పంపిణీ చేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. పాలకుల వివక్షతకు, అధికారుల నిర్లక్ష్యానికి గురై హక్కులు అవకాశాలకు ఆమడ దూరంలో అణిచివేతకు గురవుతున్న అడవి బిడ్డలు అనివార్యంగా అన్నల వెంబడి పోతున్నారని ఒకప్పుడు సుండుపల్లి ప్రాంతంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినప్పటికీ ఆర్థిక ఫలాలు దరి చేరలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గిరిజన తెగలను నిత్యం వేధిస్తూ, వారిపై అక్రమ కేసులు బనాయిసు, పశువులు వేపడానికి రానివ్వకుండా అడ్డుపడుతూ,కలప తెచ్చుకొని అమ్ముకొని జీవనం సాగించే వారిపై కేసులు బనయించడమే కాకుండా గిరిజనులకు అడవిపై ఉన్న ప్రత్యేక హక్కుల చట్టాన్ని అమలు చేయమని కోరినందుకు గిరిజన నాయకుల పై కేసులు పెట్టడం అటవీ శాఖ అధికారులకు తగదని వారు హితవు పలికారు. ఉమ్మడి జిల్లాలో యదేచ్ఛగా ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతుంటే అటవి శాఖ అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారని వారు ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా విలువైన అటవీ భూములు ఆక్రమించుకుంటుంటే అటవీశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారా అని నిలదీశారు. అడవి తల్లిని నమ్ముకున్న గిరిజన బిడ్డలు అడవిలోకి పోనివ్వకుండా, అటవీ భూములు ఇవ్వకుండా అనచివేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు. తెలంగాణ పోడు వ్యవసాయం చేసే గిరిజన రైతులపై అటవీ అధికారుల పైశాచిక దాడులను ఏ విధంగా ప్రతిఘటించారో ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు గిరిజనులకు ఉన్న ప్రత్యేక హక్కులను గుర్తించాలని, గిరిజన నాయకుడు విశ్వనాథ నాయక్ పై బనాయించిన కేసులను తక్షణం ఉపసంహరించుకోవాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

క్రీడల్లో గెలుపునకు మారుపేరుగా బీరం విద్యార్థులు

విశాలాంధ్ర – చెన్నూరు : గెలుపు అందరికీ దొరకదు కానీ గెలిచే శక్తి కొందరికే సొంతమని నిరూపించిన బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు. కృష్ణాజిల్లా, విజయవాడ నలంద స్కూల్లో జరిగినటువంటి ఫుట్బాల్ అండర్ -15 బాలుర విభాగంలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల లో10వ తరగతి చదువుతున్న జానకిరామ్, యశ్వంత్, తనిష్క్ లు అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి ,చైర్ పర్సన్ సరస్వతమ్మ , డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ లు మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధిస్తున్న వరుస విజయాలకు సంతోషించి ఏ క్రీడల్లో అయినా గెలుపు తమ సొంతమని సగర్వంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనందుకు వారిని అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా వారు అత్యున్నత ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో బీరం పాఠశాల పేరును నిలబెడతారు అని తెలియజేశారు. వ్యాయామశిక్షణ ఉపాధ్యాయుడైనటువంటి శివప్రసాద్ ను మరియు తదితరులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా , కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్ , పి.ఇ.టి లు పాల్గొన్నారు.

జెఎన్‌టియు బిటెక్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర–పులివెందుల: స్థానిక జెఎన్‌టియు కళాశాలలో శుక్రవారం బిటెక్ రెండో సంవత్సరం సెమిస్టరు ఫలితాల ను ప్రిన్సిపల్ వసుంధర ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు 286 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 175 మంది విద్యార్థుట 61.19శాతం ఉత్తీర్ణం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. రెండో సంవత్సరం రెండో సెమిస్టరులో 342 విద్యార్థులు నమోదు చేసుకోగా 241 మంది విద్యార్థులు 70.47శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ పరీక్షా ఫలితాలను కళాశాల వెబ్‌సెట్‌లో ఉంచినట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట కోదండ రాముని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : ఆంధ్రుల ఆరాధ్య దైవంగా భావించే శ్రీ ఒంటిమిట్ట కోదండ రామస్వామి పరకా మణి (హుండీ) లెక్కింపు కార్యక్రమం డిప్యూటీవో నటేష్ బాబు ఆలయ సూపర్డెంట్ ధనుంజయులు ఆధ్వర్యంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా 9,2%ూ%,171, రూపాయల నగదు కోదండ రామాలయానికి భక్తుల ద్వారా కానుకల రూపంలో నగదు అందిందని తెలిపారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర – అట్లూరు : మండలంలోని అట్లూరు సచివాలయం పరిధిలో అట్లూరు సర్పంచ్ యల్లమ్మ ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు అట్లూరు ఎంపిపి ఇన్‌ఛార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. అట్లూరు సచివాలయంలో 17 మందికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్లు అందించడం జరిగిందన్నారు. మండలంలో అట్లూరు మండలానికి గాను ఫేస్-1లో 56, ఫేస్-2లో 71 మొత్తం 127 పింఛన్లుమంజూరైనట్లు ఎంపిడిఓ సుజాతమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ చంద్రిక, నాయకులు నరసింహ, పొతప్పి నరసింహ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలి
కలెక్టర్‌కు విన్నవించిన పాత్రికేయులు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని మైదుకూరు నియోజకవర్గ, మండల పాత్రికేయులు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుకు అర్జీ ద్వారా విన్నవించారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర సమాచార కమీషనర్ నుండి అనుమతి తెచ్చుకుంటే మైదుకూరు మండల కేంద్రంలో తప్పకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చొరవతో అప్పటివరకు తెలుగు గంగ క్వార్టర్స్ లో నిరుపయోగంగా ఉన్న ఒక భవనాన్ని ప్రెస్ క్లబ్ నిర్వహణ కోసం కేటాయించమని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించడంతో ఆ మేరకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం ఎలక్ట్రాన్ మీడియా ప్రింట్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యతోనే అరటి దిగుబడి

విశాలాంధ్ర–లింగాల: అరటి సాగులో సమగ్ర యాజమాన్య చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధించవచ్చని పులివెందుల అరటి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సుశీల అన్నారు. లింగాలలో శుక్రవారం కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో అరటి రైతులకు శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ అరటిసాగుకు ప్రారంభ దశ నుంచే ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం పెస్టిసూడు యాజమాన్యం సమగ్రంగా పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. అరటిమొక్క నాటే దశలో అడుగు ఇంటూ అడుగు వెడల్పు, లోతు గుంత తీసి అందులో 50గ్రాముల సూపర్ పాస్ఫేటు, వేపపిండి, పశువుల ఎరువు వేసి అరటి మొక్కలను నాటాలన్నారు. అలా చేస్తే త్వరగా అరటిమొక్క పెరుగుతుందన్నారు. అదే విధంగా అరటిలో అధిక దిగుబడి సాధించాలంటే ప్రధానంగా వచ్చే సిగటోకా ఆకుమచ్చ తెగులును అదుపులో ఉంచుకోవాలని, ఏఏ దశలో మందుల ఉపయోగించాలన్న అంశంపై అవగాహన కల్పించారు. అలాగే కంపెనీ ప్రతినిధులు ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో కంపెనీ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, నర్సిరెడ్డి, లింగారెడ్డి, మణిదీప్ ఫర్టిలైజర్స్ యజమాని సురేష్‌కుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దర్గా ఆశీస్సులు చంద్రబాబుపై ఉండాలి: వాసు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి తొందరగా బెయి ల్ మంజూరు కావాలని 32 వ డివిజన్ టిడిపి ఇన్చార్జి హమీద్ బుకారి ఆధ్వర్యం లో ఎంతో పవిత్రమైన అమిన్ పీరా దర్గాలో శుక్రవారం నూట టెంకాయలు కొట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ను ఎదుర్కో లేక ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని తప్పుడు కేసులు బనయించడం సరికాద న్నారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ దర్గా స్వామి ఆశీస్సులు చంద్ర బాబుపై ఉండాలని వీలైనంత త్వరలో బెయిల్ మంజూరు కావాలని మంచి ఆరో గ్యంతో మళ్ళీ ప్రజల్లోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కడప నియోజకవర్గ ఇన్చార్జి మాధవి రెడ్డి, హరిప్రసాద్, జియావుద్దీన్, అఫ్జల్, ఖాజా పీర్, జిలాని భాష, రహంతుల్లా, గోవిందు సుబ్బయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

న్యాయాన్ని బ్రతికించు తల్లీ...
- చౌడమ్మకు 101 కొబ్బరి కాయలు సమర్పణ
- అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని ఆకాంక్ష

విశాలాంధ్ర – యర్రగుంట్ల : తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్‌లో ఉంచడాన్ని నిరసిస్తూ నిరసనల పర్వం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడప రోడ్డులోని క్రాంతినగర్‌కు చెందిన సుంకర నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు అమ్మవారికి 101 కొబ్బరి కాయలు సమర్పించారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులపైనే అధికార పార్టీ నేతల వేధింపులు అధికమయ్యాయని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో న్యాయాన్ని బ్రతికిం చాలని అమ్మవారిని వేడుకున్నట్లు నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా తొగటవీర క్షత్రియులు శ్రీచౌడేశ్వరి స్తోత్రం ఆలపించారు. అమ్మవారి ఆశీస్సులు తెలుగు దేశం పార్టీకి తప్పక లభిస్తాయని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుంకర సుభద్రమ్మ, భాగ్యలక్ష్మి, దస్తగిరమ్మ, గంగులమ్మ, హుస్సేనమ్మ, జయమ్మ, పరమేశ్వరి, లక్ష్మీదేవి, బోగా దేవి, వెంకటలక్షుమ్మతో పాటు కోడూరు శివశంకర్ రెడ్డి, ఎర్రిసామి, ఎలకల బయపురెడ్డి, సంజీవరెడ్డి, చాంద్ బాష, శ్రీనివాసులు, వెంకటేశు, కొండారెడ్డి, నరసింహారెడ్డి, మల్లికార్జున రెడ్డి, సుబ్రమణ్యంతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశనిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర

విశాలాంధ్ర–పులివెందుల: దేశ నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర అని జెఎన్‌టియు ప్రిన్సిపల్ ప్రొఫె సర్ వసుంధర అన్నారు. స్థానిక జెఎన్‌టియులో శుక్రవారం మోక్షగుండం విశ్వేరయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వసుంధర మాట్లాడుతూ ఇంజనీర్ల సహాయ సహకారాలతోనే దేశం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. భారతదేశపు గొప్ప ఇంజనీర్లలో విశ్వేరయ్య కూడా ఒకరన్నారు. 1955లో భారత ప్రభుత్వం విశ్వేరయ్యకు భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేశారన్నారు. ఆయన చీఫ్ ఇంజనీరుగా ఉన్న సమయంలో మైసూరులోని కృష్ణరాజసాగర్‌ను అభివృద్ధి చేసి గుర్తింపు పొందారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సూర్య నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో: స్థానిక లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఇంజ నీర్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బ్రాంచిల నుంచి ఆయా కళాశాలల విద్యార్థులు 104 ప్రాజెక్టులను సందర్శించారు. ఈ ప్రదర్శనలో ముఖ్యంగా మెకానికల్, ఎలెక్ట్రికల్ విద్యార్థులు రూపొందించిన కొత్త వెహికల్ ఆకర్షణీయంగా నిలిచింది. కార్యక్రమంలో కరస్పాండెంటు ఫాదర్ ఆంటోని, ప్రిన్సిపల్ బిట్టో పాల్గొన్నారు.

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిపుల ఐటీ కళాశాలలో శుక్రవారం ఇంజనీర్స్‌డే ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకలను కడప-కర్నూలు పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇఇసి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మనిషి దమేధస్సుకు శాస్త్రీయుత తోడైతే మహాద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించిన మహనీయుడు మోక్షగుండం విశ్వేరయ్య అన్నారు. ప్రతి విద్యార్థి మోక్షగుండం విశ్వేరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ అధ్యాపక బృందం హెచ్‌ఓడి రమేష్, అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటేష్, ధనుంజయ, పాల్గొన్నారు.

వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో: స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఇంజనీర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ యోగాంజనేయులు విశ్వేరయ్య పాలనా దక్షితను రాజకీయ మేధాసంపత్తిని, నైపుణ్యాతా దక్షిఓతను వివ రించారు. ఫిజికల్ డైరెక్టరు తేజేంద్ర విశ్వేరయ్య జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఓబులరెడ్డి, పాల్గొన్నారు.

అన్నమాచర్యలో ఘనంగా ఇంజనీరింగ్ డే

విశాలాంధ్ర – కడప కలెక్టరేట్ : స్థానిక అన్నమా చార్య ఇంజనీ రింగ్ కళాశాల ఘనంగా ఇంజనీ రింగ్ కళాశాల లో భారత రత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జన్మదినాన్ని పురస్కరిం చుకొని ఇంజనీరింగ్ డేని ఘనంగా నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఆర్ అండ్ బి కార్యనిర్వా ఇంజనీర్ ప్రభాకర్ నాయుడు మరియు మరో విశిష్ట అతిథి కడప టూరిజం కార్పొరేషన్ ఇంజనీర్ పెంచలయ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల ఘాట్ రూపకల్పన చేసిన గొప్ప వ్యక్తి శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని కొనియాడారు. అనంతరం కళాశాల చైర్మన్ చొప్ప గంగిరెడ్డి వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరు శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని 1955 వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయనకు భారత రత్నతో గౌరవించిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతుల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర–సిద్ధవటం: సిద్ధవటం మండలం లోని మాధవరం -2 గ్రామపంచాయతీలో గడప గడపకు వెళ్లి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వారికి అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ పథకాలు గురించి వారికి వివరిస్తూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడి టీచర్ తో ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలందరినీ తమ సొంత పిల్లల్లాగా భావించి వారికి మంచి పౌష్టిక ఆహారము ఇవ్వాలని కోరారు అంగన్వాడీ టీచర్ స్కూలులో కొన్ని సౌకర్యాలు గురించి వివరించగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థానిక సర్పంచ్ ఆ యొక్క సమస్యను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

సిఎస్ఆర్ విద్యార్థులను అభినందించిన జేసి ఫర్మాన్ అహ్మద్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు లోని సిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న బిఎస్సి విద్యార్థులను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అభినందించారు. విద్యార్థులు తమ రెండవ సంవత్సరంలోని ఇంటెర్న్షిప్ లో భాగంగా అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ మరియు ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీలేరు రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం ఎఫ్ఎంఈ మరియు పీఎం ఈజీపి పథకాలను క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలకు నిరుద్యోగ యువతీ యువకులకు రైతులకు మరియు డిగ్రీ కళాశాలలోనూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి ద్వారా తెలుసుకొని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ హమ్మద్ విద్యార్థులను తన కార్యాలయానికి పిలిపించుకొని అభినందించారు. కళాశాలలో చదువుతోపాటు సామాజిక అంశాలపై మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై కూడా అవగాహన కల్పించే విధంగా కృషి చేస్తున్న సిఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డిని అభినందించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ చేతుల మీదుగా విద్యార్థులు సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్

పంజం సుకుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, ఏపీ మాస్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, విద్యార్థులు తేజస్వి, ఋషశ్రీ, లక్ష్మీ ప్రసన్న ,రెడ్డి ప్రసన్న కేశవ ,శివమణి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: కురబలకోట మండలం అంగళ్ళు వద్ద ద్విచక్ర వాహనంలో వెళుతున్న విద్యార్థుల బైకును కారును ఢీ కొనడంతో ఇద్దరు విద్యార్థులు గాయాపాలయ్యారు. పోలీసులు, బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మదనపల్లె పట్టణం అమ్మచెరువు మిట్టకు చెందిన చంద్ర శేఖర్, నీలవతి కుమారుడు రెడ్డి ప్రసాద్ 21, అతని స్నేహితుడు ద్విచక్ర వాహనంలో అంగళ్ళు లోని కళాశాలకు వెళ్లే సమయంలో కారు ఢీకొని ఇద్దరు విద్యార్థుల తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెత్త తొలగింపు
విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - రామసముద్రం: విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో శుక్రవారం చిత్తుచిత్తుగా చెత్త కథనం వెలువడింది స్పందించిన రామసముద్రం సర్పంచ్ గౌను వారి కవిత మండల కేంద్రమైన రామసముద్రంలో గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా చెత్త తొలగించారు తొలగించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా చెత్త కేంద్రాలకు తరలించారు.

వినాయక ఉత్సవాల కోసం ప్రత్యేక ఆహ్వానం

విశాలాంధ్ర-పీలేరు: చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ధర్మప్రచార మహోత్సవాలు రేపు నుండి అక్టోబర్ 15 వరకు జరిగే మాసోత్సవాల సందర్భంగా పీలేరు కు చెందిన ఆలయ పాలకమండలి సభ్యులు పామిడి నరసింహులు శెట్టి పీలేరు లోని ఆర్యవైశ్యులందరికీ కరపత్రాలను ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ధర్మ ప్రచార వైభోత్సవ సభ ఆహ్వాన పత్రికలను పీలేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించి ప్రతి ఒక్కరికి ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అరవింద్, మహేష్, రవి,నగేష్,గణపతి, తులసి పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ రావాలని మంచాలమ్మకు పూజలు

విశాలాంధ్ర - రామాపురం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని రామాపురం మండలం రాచపల్లి పంచాయతీ లోని టిడిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం మంచాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని అక్రమంగా కేసులు బనాయించి రిమాండ్‌కు తరలించడం చాలా దారుణమని వారు అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజలు అందరూ సంతోషంగా ఉంటారని వారు అన్నా రు.

పేదలకు వరం సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: పేదలకు వరం సీఎం సహాయనిదిలా ఉపయోగపడుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన లబ్ధిదారులకు చెక్కులను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష , కౌన్సిలర్లతో కలసి శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. రాయచోటి పట్టణంలోని నాయబ్ సాబ్ స్ట్రీట్ కు చెందిన సయ్యద్ కు రూ 1 లక్ష,బండ్లపెంట కు చెందిన పఠాన్ జెహరూన్ బీ కి రూ 1.50 లక్షలు, బోస్ నగర్ కు చెందిన ఊటుకూరు లక్ష్మీదేవి కి రూ 30 వేలు విలువ చేసే చెక్కులను శ్రీకాంత్ రెడ్డి అందచేశారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర- నందలూరు: ఇంజనీర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ విజయభాస్కరరావు సమావేశ మందిరం నందు స్వర్గీయ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జన్మదినం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. చీఫ్ కన్సల్టెంట్ సౌత్ సెంట్రల్ రైల్వే డాక్టర్ లయన్ బచ్చు జయ భాస్కర రావు మాట్లాడుతూ నేటి యువత విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ మన్నెం రామ మోహన్ , కుర్రా మణి యాదవ్, దాసరి నరసింహులు, శ్యామనుబోయిన గురు ప్రసాద్, మోడపోతుల రాము, క్లబ్ జాయింట్ సెక్రెటరీ గంధం గంగాధర్, క్లబ్ అడ్మిన్ గుండు సురేష్, మన్నెం. యశ్వంత్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

విశాలాంధ్ర -రాజంపేట : రాష్ట్రంలో వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేస్తున్నారని రాజంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు తెలిసినంత వరకు స్వాతంత్రం సిద్ధించిన తర్వాత వైసీపీ లాంటి దుర్మార్గమైన, నియంత పోకడలుగల ప్రజాకంటక ప్రభుత్వాన్ని చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఛాన్స్ అంటూ అధికారం చేజిక్కుంచుకుని తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని,చివరకు రాజధాని లేని రాష్ట్రంగా నిలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బటన్ నొక్కడమే అభివృద్ధి అనుకుని ప్రజలపై మోయలేని భారం మోపుతూ వారి జీవితాలను అజ్ఞాతపాతంలోకి నెట్టివేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంపై ఉన్నటువంటి వ్యతిరేకతతో ప్రజలు జనసేనకు మద్దతు తెలియ జేస్తున్నారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడంపై రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తాయని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటనను ఆయన స్వాగతించారు. అధినేత నిర్ణయమే శిరోధార్యంగా భావించి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీసుకునే ఏ నిర్ణయమైనా రాష్ట్ర భవిష్యత్తుకే అన్నారు. రాజకీయాల్లో పారదర్శకత మీద లెక్చర్లు ఇచ్చే జగన్ కు ఉన్న విశ్వసనీయత ఎంత అని, అధికారంలోకి వచ్చాక ఎన్నిసార్లు మడమ తిప్పారో గుర్తుందా అంటూ గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో రానున్న 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి కలిసి పోటీ చేయడం వల్ల వైసీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయాలకు అనుగుణంగానే పనిచేస్తామన్నారు.

అవ్వా తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - రామాపురం : అవ్వా, తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన నూతన పెన్షన్ల పంపిణీలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపిపి గడికోట జనార్దన రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిసందెలో ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. వారికిచ్చే వృద్ధాప్య పింఛన్ల మొత్తాన్ని ఇచ్చిన మాట ప్రకారం పెంచుతూ ఇళ్ల వద్దే పింఛన్లు అందజేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్ష పార్టీ అని అన్నారు. ఏ ఒక్క పెన్షన్ తొలగించ కుండా కొత్త పెన్షన్లను మంజూరు చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతని నిరూపించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరోకరికి పేన్షన్ ఇచ్చేవారు కాదన్నారు. మహనేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరి పేన్షన్లు మంజూరు చేశారన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి జెడ్పిటిసి వెంకటరమణ సర్పంచ్ వెంకటరెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డిల ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అరవింద కిషోర్, ఎంపిడిఓ హైదర్ వలీ, పిఓపిఆర్డి ఉషారాణి, వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి, బాబు, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పింఛన్దారులు, పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి: మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ భారత్ లో అత్యంత గొప్ప ఇంజనీర్ అయిన భారత రత్న సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజు అయిన సెప్టెంబరు 15 ని దేశవ్యాప్తంగా 'ఇంజినీర్స్ డే' గా జరుపుకో వడం గర్వకారణం అన్నారు. ఇంజినీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మన మోక్ష గుండం విశ్వేశ్వరయ్య అని, ఇంజనీర్‌గా మన దేశ ఖ్యాతిని నలుదిశలా చాటారు అని, ఇంజనీరింగ్ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించారు అని అన్నారు. ఆయన మార్గదర్శకత్వంలో నిర్మాణాలు నేటికీ అవి చెక్కుచెదరలేదంటే అతిశయోక్తి కాదు అని ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శముగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్, డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమృత వనం నిర్మాణానికి మట్టి సేకరణ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అమృత వనం నిర్మాణానికి నాభూమి నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పవిత్రమైన స్థలాల నుంచి దోసెడు మట్టిని సేకరిస్తున్నామని కిసాన్ మోర్చా హర్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీభుజంగేశ్వర ఆలయం వద్ద, వెంకటరెడ్డిపల్లి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం వద్ద, మామిడికాయల యార్డు వద్ద, మైసూరువారిపల్లి ఆంజనేయగుడి వద్ద, జంగిటివారిపల్లి రైతు వెంకటేష్,అనంతగారి చిన్నయ్య పొలం వద్ద కలిశంలో మన్ను సేకరించి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి పంపుతామన్నారు. రామయ్య, మల్లికార్జున, వెంకటరెడ్డి,చంగల్ రెడ్డి, మల్లికార్జున,చలపతి, సుబ్రమణ్యం, సరస్వతి, వెంకటశివ, గోపికృష్ణ,సాయి, సుహాసిని,సుబ్బరాజు,శంకర్ రాజు, ఉమామహేశ్వరి, యామిని పాల్గొని మట్టిని సేకరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

విశాలాంధ్ర-గాలివీడు : గాలివీడు ఎపిజిబి బ్యాంకు ఆధ్వర్యంలో గోరాన్ చెరువు గ్రామం గేటు కుమ్మరపల్లి లో ఆర్థిక అక్షరాస్యత పై శుక్రవారము కళాజాతను నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకులు అందించే సేవలను కళాకా రులు ఆటాపాటా బుర్రకథ రూపంలో వివరించారు. బ్యాంకు లో కల్పించే ప్రభుత్వ భీమా పథకాలు ఎలా పొందాలో అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం బ్యాంక్ మేనేజర్ రమేష్ బాబు మాట్లాడు తూ నగదు రహిత లావాదేవీలపై రైతులు తమ ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరపాలన్నారు. డిజిటల్ లావాదేవీల పద్ధతులతోపాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఖాతాదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సాయి కృష్ణ , అధికారులూ, ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గ నైజేషన్ మేజిషియన్ రవి పాల్గొన్నారు.

పూలకుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర - గాలివీడు : మండ లంలోని పూలకుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం ప్రారంభమయిందనీ ఎంపిడిఒ శేకర్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడు తూ ప్రజలు సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈనెల 15 నుంచి 30 వతేదీ వరకూ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేసి వైద్యసేవలు అవసరమైన వారిని గుర్తించాలని తెలిపారు.

వినాయక విగ్రహాలకు అనుమతి తీసుకోండి :ఎస్ఐ

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో వినాయక విగ్రహాలు పెట్టే కమిటీలు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రామాపురం మండల ఎస్సై కొండారెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం గ్రామ నాయకులకు ఉత్సవ కమిటీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిసంబరా లు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాచనీయాలు సంఘటనలు జరగకుం డా జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. వినాయక చవితి యొక్క నిబంధనలు పాటించవలసిన జాగ్రత్తలు ఆయన కమిటీ సభ్యులకు నాయకులకు సూచించారు. నిమజ్జనంచీకట పడక ముందే ముగిం చాలన్నారు. ఉత్సవ విగ్రహాల దగ్గర నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛ నీయల సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, నాయకులు,కమిటీలు పాల్గొన్నారు.

వెలుగు పాఠశాలలో అన్నదానం

విశాలాంధ్ర-మదనపల్లి: శుక్రవారం బెంగళూరుకు చెందిన కర్ణాటక హై కోర్ట్ నందు రిజిస్టర్ గా విధులు నిర్వహించిన స్వర్గీయ బి. వెంకట రెడ్డిగారి వర్ధంతి సందర్భంగా సతీమణి సుజాతమ్మ, యూ.ఎస్.ఏ నందు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న టువంటి వారి పెద్ద కుమారుడు బి. వెంకటేష్ ప్రసాద్ కోడలు సోని చిన్న కుమారుడు బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి విధులు నిర్వహిస్తున్న టువంటి నందు ఎం ఎస్ సర్జన్ డాక్టర్ సతీష్ రెడ్డి , కోడలు అరవింద రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . వీరు ప్రతి సంవత్సరం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమం వెలుగు సంస్థ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం వెలుగు పాఠశాల కార్యదర్శి యం.ఉదయ్ మోహన్ రెడ్డి కన్వీనర్ భాగ్యలక్ష్మి , వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బం ది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ వైద్య సిబ్బందికి తెలియ జేశారు. శుక్రవారం తిరుమల రాయగుట్ట వద్ద జగనన్న కాలనీ పరిశీలించారు. పరిసరాలను పరిశీలించి లార్వాలపై సర్వే కాలనీలో తిరిగి జ్వరాలపై సర్వే చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ప్రతి ఒక్కరూ వారంలో డ్రై డే పాటించాలని తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని తెలియజేశారు .సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం జ్వరం ఉన్నవారికి ఆర్ డి టి రక్తం పరీక్షలు చేపట్టడం చేయాల న్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. ప్రసాద్ యాదవ్ జయరామయ్య తో కలిసి లార్వాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివరామకృష్ణ పార్వతమ్మ రవిశంకర్ రామచంద్ర ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం
ఐదుగురు మృతి- 11 మందికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - పీలేరు : కడప- చిత్తూరు జాతీయ రహదారిపై కె.వి పల్లి మండల పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈప్రమాదంలో ఐదుమంది సంఘటనా స్థలంలోని దుర్మరణం చెందగా 11మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం తెల్లవారుజామున కడప వైపు నుండి చిత్తూరు వైపు వెళ్లే లారీ, చిత్తూరు వైపు నుండి కడప వైపు వెళ్లే కర్ణాటక రాష్ట్రం బెల్గాం పట్టణం అత్తిని కి చెందిన 16 మంది తిరుమల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో చిత్తూరు కర్నూలు జాతీయ రహదారిపై మండల పరిధిలోని మఠంపల్లి వద్ద లారీ, తుఫాన్ వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా తుఫాన్ వెహికల్ లో ప్రయాణిస్తున్న ఐదు మంది సంఘటన స్థలంలోని దుర్మరణం చెందారు 11మందికి తీవ్రగాయాలు అయ్యాయి వీరిలో ఏడు మంది పరిస్థితి విషమంగా ఉందని సమాచారం క్షతగాత్రులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలాన్ని నూతన ఎస్పీ కృష్ణారావు,డీఎస్పీ మహబూబ్ బాషా సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాద ఘటనలను పరిశీలించారు వీరి వెంట కలకడ సీఐ నాగేంద్ర ఎస్ఐ లు తిప్పేస్వామి లోకేష్ లు ఉన్నారు.

నిమజ్జన కార్యక్రమాన్ని ఎస్వీబీసీలో ప్రసారం చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణంలో అత్యంత వైభవముగా నిర్వహించే వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ఛానల్‌లో ప్రసారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు జెసికి శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. పీలేరు నియోజకవర్గం కెవి. పల్లిలో జగనన్న కు చెపుదాం కార్యక్రమంలో జెసి విచ్చేసిన సందర్భంగా అక్కడే ఉన్న పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి లతో కలిపి పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా హబీబ్ భాషా మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత పీలేరులో ఐకమత్యంగా, అంగరంగ వైభవంగా వినాయక చవితి పండుగ మరియు అంతటి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్ళేది పీలేరు పట్టణం మాత్రం ఒకటేనని, అలాంటి పవిత్రమైన గణేష్ నిమజ్జనాన్ని ఎస్వీబీసీల ప్రసారం చేస్తే పీలేరు రెండు తెలుగు రాష్టాలలో చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాలలో చరిత్ర పుటలలో నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా తో పాటు వార్డు సభ్యులు అబీద్, శ్రీనాథ్ రెడ్డి ఎంపీటీసీలు జైపాల్ రెడ్డి శోభారాణి,విక్టరీ వెంకటరమణారెడ్డి,వైసిపి నాయకులు వెంకటరమణ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా ఇంజనీర్స్ దే వేడుకలు

విశాలాంధ్ర- రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్ట ణం బోస్నగర్లో గల నారాయణ పాఠశాలలో శుక్రవారం ఇంజినీర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఖాదర్ వలి మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డే వేడుకలను ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి విద్యార్థి నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అగస్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం పాత రాయచోటి అగస్తేశ్వర ఆలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బనాయించిన అక్రమ కేసులలో త్వరగా బెయిల్ రావాలని,టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలతో శుక్రవారం కలిసి పాత రాయచోటి యూత్ ఆధ్వర్యంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరికాయలులి కొట్టారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సలం, మండ్ల సతీష్, కటారు శివ,మహేష్, రూపేష్, హరీష్, ప్రవీణ్, బాబు, చంద్రశేఖర్, ప్రదీప్, శివ దూడిమాని, దుర్గ, సాయి, హర్షపవన్, మేస్త్రి రెడ్డి, మేస్త్రి భాస్కర్, సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, మన్నూరు రాజశేఖర్, బడిశెట్టి రవి, ముని తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి రోజులు దగ్గర పడ్డాయి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డా యని ఎంఆర్ పిఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు నగిరిపాటి చంగయ్యమాదిగ పేర్కొన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలంటూ నగిరిపాటి చంగయ్య మాదిగ అద్వర్యంలో టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలేనిరాహార దీక్షలు శుక్రవారానికి 3 రోజుకు చేరుకున్నాయి.ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు నాగిపోగు పెంచలయ్య మాదిగ, పల్లెపాకల శంకరయ్య మాదిగ,ఇరువూరి చిరంజీవి మాదిగ, బాలిపోగు వెంకట య్య, కోడూరు మండల నాయకులు తాడి శిద్దయ్య మాదిగ, మాధవరంపోడు గ్రామ కమిటీ పోలి సిద్దయ్య మాదిగ, వెంకట రమణ, చంగయ్య మాదిగ, రామకృష్ణ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, రెడ్డిపాక చంగయ్య మాదిగ,మందపాటి ఈశ్వరయ్య మాదిగ, పెనగ లూరు మండల నాయకులు పసుపులేటి జయరామయ్య మాదిగ, కుంచం శ్రీనివాసుల మాదిగ,యాదవ సంఘం లీడర్ మోడి సుబ్రమణ్యంణ్ణ మద్దతు తెలిపి రిలే నిరాహారదీక్షల్లో కూర్చోన్నారు.

ఆయుష్మాన్ భారత్ ద్వారా మంచి వైద్యం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: వైద్య ఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ భారత్ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనుందని లక్కిరెడ్డి పల్లి మండల సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి సూపర్డెంట్ ధరణి కుమార్ పేర్కొన్నారు. నేటి నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రతి శనివారం 5 మంది స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య సేవలు అందించ బడతాయని తెలిపారు.ఈ సేవలలో భాగంగా ప్రసూతి, ఈ ఎన్ టి, జనరల్ సర్జరీ, సైక్రియాటిస్ట్, పీడియాట్రిక్స్ విభాగాలకు సంబంధిం చిన రోగాలకు వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు.ఈ కార్యక్ర మం ద్వారా పేద ప్రజలు సుదూరప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలకు ఇబ్బంది పడకుండా మండల స్థాయిలోనే అన్ని వసతులతో కూడిన వైద్యం లభిస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా వైద్యం పొందిన ప్రతి ఒక్క రోగి యొక్క ఆరోగ్య విషయాలను ఐడెంటి కార్డులో పొందుపరిచి అందచేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు కీర్తి రెడ్డి, సజ్జత్ నవాజ్, జీవన్, భరత్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 162 వ జయంతి సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ విభాగపు ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా , ఆర్డబ్ల్యూఎస్ విభాగపు జూనియర్ ఇంజనీర్ హరినాథ్ విశిష్ట అతిథిగా హాజరై మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణారెడ్డి హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పునరుత్పాదక వనరుల పైన(రెనివబుల్ ఎనర్జీ సోర్సెస్) పరిశోధనలు జరిపి ఈ విభాగంలో భవిష్యత్ తరాలకు ఎదురయ్యే ఇంధన సమస్యలకు పరిష్కార మార్గం దిశగా అడుగులు వేయాలని యువ ఇంజనీర్లకు పిలుపునిచ్చారు . విద్యుత్ పొదుపు విద్యుత్ ఉత్పత్తితో సమానమని కావున ప్రతి ఒక్కరూ అనవసర విద్యుత్ వినియోగాన్ని అరికట్టాలని సూచించారు . హరినాథ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సు నందు అన్ని విభాగాలు సమ ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని కావున విద్యార్థులు వారి విభాగముల యందు ప్రతిభ కనపరిచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగపు అధికారి కరుణాకర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు . ఇంజనీర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఎలక్యూషన్ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన అతిథులను కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానించింది .ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ .బాలాజీ ,వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నాగూర్‌దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిడిపినేత వతన్‌నిసార్

విశాలాంధ్ర-రాయచోటి:రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్, టిడిపి మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ, రియాజ్ అలీతో కలిసి శుక్రవారం తమిళనాడులోని నాగపట్నంలో వెలసిన ప్రసిద్ధ 'నాగూర్ ఖాదర్ వలీ' దర్గాలో సందర్శించి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కుట్రపన్ని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరుతో అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు పంపినందుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని, కోరుకుంటూ సదింపులు చేసి భక్తులకుమిఠాయిపంచిపెట్టిప్రత్యేకప్రార్థనలుచేసి. చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని ఆయనకు నాగూర్ షరీఫ్ మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నట్లు వతన్ నిసార్ తెలిపారు.

పెండింగ్ ఫామ్‌లను త్వరగా పరిష్కరించేందుకు కృషి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించి పెండింగ్ ఫామ్ లను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో... 2024 ఓటరు జాబితా సంక్షిప్త సవరణపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సమావేశం నిర్వహించారు.పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణలో రాజకీయ పార్టీలు తగిన సలహాలు సూచనలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో జేసి పలు అంశాలలో చర్చించి వారి సందేహాలకు తగిన పరిష్కారాలు తెలియజేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి రాజంపేట ఆర్డీవోలు రంగస్వామి రామకృష్ణారెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్-2ఎస్.డి.సి గోపాలకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



చేపలకోసం చెరువు తూము ధ్వంసం

విశాలాంధ్ర - కాశినాయన : రైతుల భూములు బీడువారకుండా పచ్చని పైర్లతోకలకలాడేందు కురాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రమించి అన్ని చెరువులను బ్రహ్మాసాగర్ నీటితో నింపితే కొందరి స్వార్థం కారణంగా చెరువుల తూములు ధ్వంసం చేసి నీటిని వంకలపాలు చేస్తున్నా,నీటి పారు ల్దల శాఖ అధికారులు ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు అనేది అక్షర సత్యం అనిచెప్ప వచ్చు. కడపజిల్లా కాశినాయన మండలం లోని అమగంపల్లి చెరువులో చేపల కోసం ఓవ్యక్తిపకంగా తూముధ్వంసం చేసి నీటిని వృధా చేశారు. దీని కార ణంగా చెరువునీటిని నమ్ముకొని సుమారు 300 ఎకరాల్లో సాగు చేసి న వరిపంట నీళ్లు లేక ఎండుముఖం పట్టింది.రైతులు లబోదిబోమంటు న్నారు.అక్కంపేట కు చెందినవెంకట సుబ్బారెడ్డి (గాలి) అనేవ్యక్తిఅమగం పల్లి చెరువులో అనధికారికంగా చేపల పెంపకం చేపట్టారు.అవి పట్టేందుకు చెరువు నీటిని బయటకు పంపాలంటే అడ్డంగా ఉన్న తూమును జేసిబితో ధ్వంసం చేసి బయటకు వదిలివేశారు. అయితే రైతులు చేరువు నీళ్లు ఉన్నాయని వరి పంట సాగుచేశారు.నీళ్లు బయటకు వెళ్లిపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవిషయా న్ని సంబంధించిన నీటిపారుదల శాఖ అధికారులకు పిర్యాదు చేసిన కనీసం వాళ్ళు తొంగిచూచిన పాపా న పోలేదని రైతులు వాపోయారు. నీళ్లుచెరువులో నుంచి బయటకు వెళ్లడంతో చెరువులో ఏకంగా చేపల తొట్టిని జేసిబితో త్రవ్వి పెద్ద కట్ట వేశారు.ఎవరైనా అడిగితే మా పట్టా అంటారన్నారు. చెరువులో పట్టా ఎలా వస్తుందని అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని వారు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్,బద్వేలు ఆర్డీఓ లు స్పందించి చెరువు తూము ను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసులు పెట్టి,అక్రమంగా నిర్మించిన చేపల చెరువును తొలగించాలని రైతులు కోరుతున్నారు.



కెవికెలో రైతులకు మినుములు పంపిణీ

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక కృషి కేంద్రం ఊటుకూరు నందు శుక్రవారం నాడు రైతులకు మినుములతో పాటు విత్తన శుద్ధి మందులను రైతులకు అందజేస్తామన్నారు. కె.వి.కె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య పేర్కొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ మినుములో జిబిజి 1 అనే విత్తన రకం రైతులకు అందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ రకం విత్తనం విత్తుకోవడానికి అనుకూలంగా ఉంటుం దని, ఈ రకం మినుములో వచ్చే పల్లాకు తెగుళ్లను తట్టుకునే పాలిష్ రకమని, పంట వేసిన 70- 75 రోజులకు పంట చేతికి వస్తుందని, ఎకరాకు 8 నుంచి 9 క్వింటాళ్ల దిగుబడి వస్తుం దని,ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, సాయి మహేశ్వరి,మానస,ప్రశాంతి,మండలపరిధిలోనిబుసిరెడ్డిపల్లె,ఆపరాజు పల్లి రైతులు పాల్గొన్నారు.



ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : ఖరీఫ్ సాగుకు జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో సరిపడా సాగునీటి లభ్యత లేని కారణంగా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నీటి పారుదల సలహా మండలి మరియు జిల్లా వ్యవసాయ సలహా మండలి ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరుల శాఖ ఎస్.ఈ. మల్లికార్జున రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆరుతడి పంటలపై దృష్టి సారించి చిరు ధాన్యాలు మిల్లెట్స్ సాగును పెంచడానికి రైతులను ప్రోత్సహించాలని జేసీ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మొత్తం 28.01 టీ.ఎం.సీల నీరు మాత్రమే వినియోగానికి అందుబాటులో ఉందన్నారు. తుంగభద్ర, శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటి విడుదల ప్రస్తుత సీజన్ లో లేనందున కేసి కెనాల్ పరిధిలో, ఎస్.ఆర్.-1 పరిధిలో నీటి లభ్యత లేనందున ఈ రెండు ఆయకట్టుల పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్ కు నీరు అందివ్వలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రత్యామ్నాయంగా కేసి కెనాల్ నుండి అదినిమ్మాయపల్లె ఆనకట్ట ద్వారా కమలాపురం, కడప పరిధిలోని 10,000 ఎకరాలకు మాత్రమే ఈ ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రస్తుత పరిస్థి తుల దృష్ట్యా ఈ ఆయకట్టుల పరిధిలో పంటల సాగు చేయవద్దని నీటి పారుదల శాఖ అధికా రులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపీ పీడి రవీంద్రరెడ్డి, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, ఆత్మ పీడి విజయ కుమారి, డీసిఓ సుభాషిణి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ, ఉద్యాన శాఖ,మత్స్యశాఖ,సహకార,సివిల్‌సప్లై, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి లో ప్రతిభ కనబరిచిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : కడప నగరంలోని స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఈనెల గోవాలోని కోకో పోటీలలో సుమారు 21 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషమని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఎం వివేకానంద రెడ్డి తెలిపారు. మా విద్యాస ంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఆయన తెలిపారు. ఇప్పటికే మా సంస్థలో చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పుకోవడంలో గర్వంగా ఉందన్నారు. ఎంతోమందికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించు కున్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటి జై చంద్ర లక్ష్మయ్య నాగార్జున పాల్గొన్నారు.

పరిశోధనలో లాంగ్వేజి కీలకం

సెంట్రల్ యూనివర్సిటీ సహాయ ఆచార్యులు డాక్టర్ జాస్తి అప్ప స్వామి

విశాలాంధ్ర - వై.వి.యు : పరిశోధన రూపకల్పనలో లాంగ్వేజి అత్యంత కీలకమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సహాయ ఆచార్యులు డాక్టర్ అప్ప స్వామి అన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయం రీసెర్చ్ స్కాలర్లు వారి పరిశోధనలను ప్రామాణికంగా రూపొందించేందుకు అణువుగా "రీసెర్చ్ మెథడాలజీ"పై నిపుణులు శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం హైదరాబాద్ సెం ట్రల్ యూని వర్సిటీ ఇంగ్లీష్ శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ జాస్తి అప్ప స్వామి ప్రొఫెసర్ హాజరై విద్యార్థులకు పరిశోధన నివేదిక తయారీ, ప్రఖ్యాత జర్నల్స్‌కు ఆర్టికల్ రూపకల్పన, పరిశోధన రచన, భాషా శాస్త్రం, పరిశోధన సమీక్ష విషయాలపై అవగాహన కల్పించారు. వైవియు పర్యావ రణ శాస్త్రశాఖ సహ ఆచార్యులు డా.శ్రీధర్ రెడ్డి పరిశోధనలో డేటా కలెక్షన్, డేటా అనాలసిస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సంచాలకులు ఆచార్య చంద్ర ఓబులరెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్ , పార్ట్ టైం, ఎక్స్ట్రా మ్యూరల్ రీసెర్చ్ స్కాలర్లకు పరిశో ధన విధానాలపై ప్రతి శుక్ర, శనివారం నిపుణులను ఆహ్వానించి శిక్షనిస్తున్నామన్నారు. ఉపకు లపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకు నాణ్యమైన పరిశోధనలే లక్ష్యంగా ఈ ప్రక్రియ చేపట్టామన్నారు.

పాఠ్యాంశం క్రియాశీలక దృక్పథం పై ఉపన్యాసం: వేమన యూనివర్సిటీ ఆంగ్ల శాఖ విద్యార్థులకు ' టెస్ట్ ఇన్ ద కాంటెస్ట్ (పాఠ్యాంశము క్రియాశీల దృక్పథం) అనే అంశంపై హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సహాయ ఆచార్యులు డా. జాస్తి అప్ప స్వామి ఉపన్యాసించారు. ఆంగ్ల శాఖ విద్యార్థులు, పరిశోధకులు ఆంగ్ల సాహిత్యాన్ని భాషా కోణంలో చదివి అర్థం చేసుకో వాలని సూచించారు. అప్పుడే మీరు ఆంగ్ల సాహిత్యంలో రాణిస్తారన్నారు. శ్రవణము, భాషణం, పఠనం లేఖనం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆంగ్ల శాఖ విభాగాధిపతి డా. మెర్సీ విజేత, ఆచార్య పుత్త పద్మ, డా. ఆర్ వి. జయంత్ కశ్యప్, అధ్యాపకులు,విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

టిడిపి దీక్షలకు సిపిఐ మద్దతు



విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర బద్వేల్ పట్టణ నాయకులతో శిబిరం వద్దకు వెళ్లి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అప్రజాస్వామికంగా, అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ ఖండిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతూ ఒక నియంతృత్వ పరిపాలన చేస్తున్నారని, దీని వల్ల రాబోవు రోజులలో ఏ రాజకీయ పార్టీ కానీ ప్రశ్నించే గొంతుకలు ఒక్కటి కూడా పనిచేయవని, రాబోవు ఎన్నికలలో అతి త్వరలో జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానీకం జగన్మోహన్ రెడ్డి పాలనపై తీవ్రమైన వ్యతిరేకంగా ఉన్నారని, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు ఇప్పటికే వారి హక్కుల కోసం పోరాడి అప్పటికి ఏమీ చేయలేదని తక్షణమే ఈ ప్రభుత్వ తీరు నిరసిస్తూ అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ల్యాండు, సాండ్, ఇసుక మద్యం మాఫియా విపరీతంగా పెరిగిందని, రాష్ట్ర అభివృద్ధికి ఏ ఒక్క పని చేయని ఈ ముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపాల్సిందే తప్ప మరొకటి కాదన్నారు. చంద్రబాబు నాయుడు జాతీయస్థాయిలో ఎంతోమంది నాయకులతో రాజకీయ పార్టీలతో సఖ్యతగా ఉన్నారని స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి పసలేకున్నా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని, తక్షణమైన విడుదల చేయాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నాము. మద్దతు ఇచ్చిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు, కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, జి యల్ నరసింహ, పెంచలయ్య, నాగేష్, విజయమ్మ, సంజీవ్, నాయకులు నాగసుబ్బయ్య, సుబ్బారెడ్డి, మునిరత్నం, సుబ్బరాయుడు, నారాయణ, నవనీతమ్మ, మూర లక్ష్మమ్మ, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

ఐపిఎం పద్ధతిలో సాగుతున్న వంగతోట పరిశీలన

- ప్రసాద్ రెడ్డిని సన్మానిస్తున్న పీలేరు వ్యవసాయ శాఖ అధికారులు
- పీలేరులో రాష్ట్ర ఉద్యాన శాఖ సలహా కమిటీ సభ్యుడు విస్తృత పర్యటన



విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర ఉద్యాన శాఖ సలహా కమిటీ సభ్యుడు, కడప జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షుడు అయిన సంబటూరు ప్రసాద్ రెడ్డి గురువారం పీలేరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి విజ్ఞప్తి మేరకు ఆయన పీలేరులో పర్యటించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ కోసం ఆయిల్ సీడ్స్ ప్రాంగణంలో కేటాయించిన ఎకరా భూమి, ఏపీఐఐసి లేఔట్ లో ఫుట్ పార్క్ కోసం కేటాయించిన 30 ఎకరాలను పరిశీలించారు. పిఎంఈజిపి, పీఎంఎఫ్ఎంఈ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసిన స్థానిక సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం పీలేరు మండలం పంచాయతీ కుమ్మరి పల్లె వద్ద ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ పద్ధతిలో సాగుతున్న వంగతోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి నేతృత్వంలో సాగుతున్న పంటలను పరిశీలించి ఆ పద్ధతులను తమ జిల్లాల్లో అమలు చేసే విధంగా అధ్యయనం చేసేందుకు వచ్చానన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి కృషి కారణంగా పీలేరులో చిరుధాన్యాలు ఫుట్పార్క్ కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఫుట్ పార్క్ ఏర్పాటు అయితే ప్రభుత్వం ఆశిస్తున్నట్లు అనేక పరిశ్రమలు పీలేరుకు వస్తాయని తద్వారా పీలేరు ప్రాంతమే కాకుండా అనమయ్య జిల్లాలోని రైతాంగం పండించే పంటలను మంచి ధరలు లభిస్తాయి అన్నారు. త్వరలోనే తమ జిల్లా సలహా మండలి సభ్యులతో మరోమారు పీలేరులో పర్యటిస్తామన్నారు. అంతకుముందు ఆయనను స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధి షావలి ఏడి రమణరావు ఏవోలు, రమాదేవి, కరుణాకర్ ఏఈఓ నజీర్ హెచ్ఇఓ దరహాస్, సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ మా ధ్యేయం : గండికోట వెంకటేష్

రెండవ రోజు ఎం.ఆర్.పి.ఎస్, ఎంఎస్‌పి రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు : మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై కేవలం మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కె.వి పల్లి ఎం ఆర్ పి ఎస్ గౌరవ సలహాదారులు ముల్లంగి గురవయ్య, మండల ఇంచార్జ్ వంగల్ల శ్రీనివాసులు, ఎం.ఎస్.పి మండల కన్వీనర్ దొడ్డి వెంకటా చలపతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 18 తేది నుండి 22 తేది వరకు జరుగు ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగ మాదిగ ఉపకలాలకు విద్యా ఉద్యోగ రంగాల్లో సంపూర్ణతమైన న్యాయం చేసే దిశగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారి పార్టీ ఎంపీలు ద్వారా కచ్చితంగా మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం చేసే దిశగా భారతీయ జనతా పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా వైయస్సార్సీపి ఎంపీలకు సూచన ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి కి విన్నవించుకుంటు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ కో ఇన్చార్జ్ ఆనంద, ఎం ఎస్ పి కో ఇన్చార్జ్ బేతపూరి వెంకటరమణ, రాజేష్, ఎం హేమంత్ కుమార్, బేతపూడి దయాకర, అమృతపురి లక్ష్మయ్య , కృష్ణమ్మ, వంగల్ల వెంకటరమణ,ఎం ఈ ఎఫ్ నాయకులు దొడ్డి శ్రీరాములు, వీరాంజనేయులు, మదన్మోహన్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నునిరసిస్తూ నిరాహారదీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి,పీలేరునియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ టీడీపీ కార్యాలయంలో టీడీపీశ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ నిరాహారదీక్ష చేపట్టారు.ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్రరైతుసంఘం ఉపాధ్యక్షులు మల్లారపు రవిప్రకాష్ నాయుడు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బాబురెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర ఏళ్లుగా ప్రజావేదిక మొదలుకొని కూల్చడాలు ,పడగొట్ట డాలు, వ్యకిగత కక్షలు, టీడీపీ నాయకులపై అక్రమఅరెస్ట్ లే తప్ప అభివృద్ధి సూన్యమని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజాశ్రేయస్సే పరమావధిగా,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా, రోజుకు18గంటలు ప్రజలకోసం పాటుపడి పనిచేస్తూ 14ఏళ్ల ముఖ్యమంత్రి 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తిని అక్రమకేసులతో బెదిరించడంతో జగన్మోహన్ రెడ్డి వక్ర బుద్ధి బైటపడిందని అన్నారు.క్రమశిక్షణతో పార్టీని నడుపుతూ కార్యకర్తల్ని దిశానిర్దేశంచేస్తూ మచ్చలేకుండా ప్రపంచస్థాయికి ఎదిగిన వ్యక్తికి మరక అంటించడం సబబుకాదనిఅన్నారు. ఈకార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి, టి ఎల్ వెంకటేష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు మద్దతు పలికారు.వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుపై ఉద్దేశపూర్వకంగానే అక్రమఅరెస్ట్ చేయడం దుర్మార్గమని యావత్ ప్రపంచమంతా ముక్తకంఠంతో చంద్రబాబునాయుడు అరెస్టువ్యతిరేకిస్తున్నాయని,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామనిఅన్నారు. అక్రమఅరెస్ట్ లతో టీడీపీ ప్రభంజనాన్ని ఆపలేరని 2024ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి ప్రతిపక్ష పార్టీలు ప్రజలు ఏకమై పట్టంకట్టడం ఖాయమని, రాబోయేరోజుల్లో వైకాపా సృష్టిస్తున్న అక్రమఅరెస్ట్ లు,దౌర్జన్యాలపై ధర్మపోరాటం తప్పదని అన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు ,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

వైద్య విద్యా రంగంలో సువర్ణధ్యాయం

5 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభం
జ్యూమ్ కాన్ఫరెన్స్ మీటింగ్ లో పాల్గొన్న రిమ్స్ అధికారులు



విశాలాంధ్ర - కడప : కడప నగర శివారులోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలోని ఆడిటోరియంలో సియం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించే 5 నూతన మెడికల్ కళాశాల జ్యూమ్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రిమ్స్ అధికారులు పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క రోజులో, నేడు అనగా శుక్రవారం రోజున 5 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు.తండ్రి దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రజా వైద్యులైతే, తండ్రికి మించిన తనయుడుగా గొప్ప సామాజిక వైద్యులు అనిపించుకున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి వైద్యులను దైవ దూతలుగా పోల్చిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి స్వాతంత్ర్యనంతర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలుండగా, వైద్యో నారాయణ హరి అన్న సూక్తిని ఆదర్శంగా తీసుకొని, గౌ. ముఖ్యమంత్రి గారు అత్యంత సాహసోపేతమైన, చారిత్రత్మాక నిర్ణయం తీసుకొని 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించే దిశలో భాగంగా, 2023-24 విద్యా సంవత్సరంలో, విజయ నగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం మరియు నంద్యాల జిల్లాలలో 5 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించడం జరిగింది. అతి తక్కువ వ్యవధిలో, కేవలం ఒక సంవత్సరం కన్నా తక్కువ వ్యవధిలో, అత్యంత ఆధునిక వసతులతో నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించడం రాయలసీమ వైద్య చరిత్రలో గొప్ప సువర్ణాధ్యాయం మొదలయ్యిందని గర్వంగా చెప్పుకోవాలి. ఈ కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ,సూపరిం టెండెంట్ డాక్టర్ రమాదేవి,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్,సీఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీనివాసులు, వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోడూరు ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ బదిలీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లో పని చేస్తున్న ఎస్ఐ-1 మోహన్ కుమార్ గౌడ్ రాజంపేటకు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. కడపలో పనిచేస్తున్న ఎస్ఐ డాక్టర్ నాయక్ కోడూరుకు రానున్నట్లు సమాచారం. 10 అక్టోబర్ 2022న రైల్వేకోడూరు ఎస్ఐ -1గా మోహన్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. సుమారు 11 నెలలు పని చేశారు.

ఏఐటీఎస్ లో ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - రాజంపేట: మండల కేంద్రంలోని బోయినపల్లి అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్‌లో శుక్రవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ అధ్యాపకులు, విద్యార్థులు నివాళులు అర్పించారు.డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ ఇంజనీర్స్ డే ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఏటా సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ ఇంజనీర్ల దినోత్సవం మన దేశ ప్రగతికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ఇంజనీరింగ్ అభిరుచి మరియు ఆవిష్కరణలతో స్వీకరించాలని కోరారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం మరియు విజయాలను అనర్గళంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇంజనీరింగ్ విద్య పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించినందుకు ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎల్. హరి కృష్ణ, డా. ఎ. హేమంత కుమార్, కె. శ్రీనివాసరావులను సత్కరించారు. అలాగే స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుతున్న ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలితను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో ప్రొఫెషనల్ బాడీస్ డీన్ ప్రొఫెసర్ ఎం. సుబ్బారావు హాజరై నేటి ప్రపంచంలో ఇంజనీరింగ్ యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న పాత్రపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. డాక్టర్ పి.వి. సంజీవ కుమార్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్ కోఆర్డినేటర్ మరియు ఈవెంట్ కోఆర్డినేటర్ ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. ఏఐటీఎస్ రాజంపేటలో జరిగిన జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. తమ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం తమకెంతో ఆనందంగా ఉందని కళాశాల గౌరవ కార్యదర్శి డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇంజనీరింగ్ ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జనసేనతో కలిసి పనిచేస్తాం : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



విశాలాంధ్ర - కమలాపురం : ప్రస్తుతం రాష్ట్ర సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అంతా దౌర్జన్యాలు అవినీతిమయమేనని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవరణంలో మూడవరోజు చంద్రబాబుకు మేము సైతం తోడు కార్యక్రమం భాగంగా పెండ్లి మరి మండల కన్వీనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతము ఆ పార్టీ నాయకులు అవినీతి తమన్ ప్రధాన అజెండాగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా లిక్కర్‌లో గాని ఇసుకలో గాని ఖనిజ సంపదలో గాని ఎక్కడికి వెళ్ళినా అందిన కాడికి దోచుకోవాలనే ఉద్దేశం తప్ప ప్రజల శ్రేయస్సు కనిపించలేదన్నారు అవినీతిలో మామా అల్లుళ్ళు ప్రథమ స్థానంలో ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు జగన్ క్రిమినల్ అయ్యాడని ఏ ఆధారం లేకపోయినా చంద్రబాబును కూడా బలవంతంగా క్రిమినల్ అనే ముద్ర వేయాలని జగన్ ప్రయత్నిస్తున్నాడని అది విఫలయత్నం అవుతుందని త్వరలోనే న్యాయం స్థానంలో చంద్రబాబు నాయుడుకి బెయిల్ వస్తుందన్నారు .మా నాయకుడు చంద్రబాబునాయుడు దేశంలోని ప్రధాన నాయకుల్లో ఒకడని ఎటువంటి తప్పు చేయలేదని, దేశంలోని అన్ని పార్టీల నాయకులు చంద్రబాబు అరెస్టును ఖండించి ఇది చాలా దుర్మార్గమైన చర్య అని వ్యతిరేకిస్తున్నారన్నారు.వైసీపీ నాయకులు కొండలు, గుట్టలు, వంకలు ఆక్రమించారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ప్రజలకు ఇస్తామన్నారు.గత నాలుగైదు రోజులుగా చంద్రబాబు అక్రమ అరెస్టుపై నాయకులు, కార్యకర్తలు వివిధ కార్యక్రమాలు చేస్తున్నారని వారందరిపై సాక్షి పేపర్, సాక్షి నాయకులు కేసులు పెట్టించారన్నారు. విఎన్ పల్లి మండలంలో ని కొమ్మోది గ్రామ సమీపంలో రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కొని సర్వరాయ సాగర్ ప్రాజెక్టును నిర్మించారని ఈ ప్రాజెక్టును 2004లో ప్రారంభించి 2007 కల్లా నీళ్ళు ఇవ్వాలని చేపట్టిన సర్వరాయసాగర్ ప్రాజెక్ట్ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి బినామీ పేరుతో కాంట్రాక్ట్ తీసుకుని 19ఏళ్లు అవుతున్నా పూర్తి చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు ని కలిసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి తో పొత్తు ఉంటుందని ప్రకటించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు అరెస్టును దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి తప్పు అని నిరసన కార్యక్రమాలు చేపట్టడం అది చంద్రబాబు నాయుడు యొక్క గొప్పతనం అన్నారు దేశంలో ఎక్కడైనా సమస్యలు వచ్చినప్పుడు ర్యాలీలు, నిరసనలు, బంధులు చేసుకొనే హక్కు ఉంటుందని అందుకు అనుమతులు కూడా ఇస్తారని కానీ ఇక్కడ మాత్రం అలా చేయకూడదని ఒకవేళ ఎవరైనా నిరసన తెలిపినా కేసులు పెడుతున్నారు. పోలీసులు వైసీపీ తొత్తులుగా ఉంటూ ఎన్ని కేసులు పెట్టినా ఒక్క టిడిపి కార్యకర్త కూడా భయపడరన్నారు.చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారంటీ, లోకేష్ చేస్తున్న యువగళానికి వస్తున్న ప్రజాధరణ చూసి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో టిడిపి బలపడిందని ఈ భయంతోనే ముఖ్యమంత్రి జగన్ దురాఘతాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి మాజీ ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, కాపు ప్రచార నాయకుడు దాదిరామయ్య, నాయకులు కంకర సుబ్బారెడ్డి రామ మోహన్ రెడ్డి బోయిళ్ళ శంకర్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి ఓబయ్య పెండ్లిమర్రి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులు సాధించే దిశగా కృషిచేయాలి

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రైతులు అధిక దిగుబడులు సాధించే దిశగా వ్యవసాయాధికారులు కృషి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి, నీటి పారుదల సలహా మండలి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, నీటిపారుదల శాఖ ఎస్ ఈ కృష్ణమూర్తి, వ్యవసాయ సలహా మండల సభ్యులు బోడే షావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటే సమాజం బాగుంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాభి వృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఈ దిశగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఎరువులు మార్కెట్ ధర కంటే ఆర్బికేలలో తక్కువ ధరకు అమ్మేటట్లు చూడాలన్నారు. పంట సాగుచేసిన రైతులందరూ తప్పకుండా ఈ పంట నమోదు చేసుకునేటట్లు చూడాలన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు 80 శాతం సబ్సిడీతో 1335 క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేయడం జరిగిందని అవసరమైన రైతులం దరూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో లేవనెత్తిన సమస్య లన్నీ అధికారులు నోట్ చేసుకొని వారం రోజుల లోపల తమకు ఆక్షన్ టేకెన్ రిపోర్టు సమర్పించాలన్నారు. జిల్లాలో ఈ పంట నమోదు, రైతుల బయోమెట్రిక్ అదెంటికేషన్ త్వరితగతన పూర్తయ్యేటట్టు చూడాలన్నారు. ఈ-పంట నమోదుకు సంబంధించి ఒక రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా చూడాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నీటిపారుదల శాఖ ఎస్ఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో 8, రిజర్వాయర్లు,3272 చెరువులు ఉన్నాయన్నారు. గత జులై మాసంలో వెలిగల్లు రిజర్వాయర్ నుంచి ఎడమ కుడి కాలువలకు 55 కిలోమీటర్ల వరకు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. దీంతో 30 చెరువులకు నీరు నింపడం జరిగిందని చెరువులకు నీరు నింపడం వల్ల బోరు బావులలో నీటిమట్టం చాలావరకు పెరిగిందన్నారు.